క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

కంచిలి: కంచిలిలోని కంచమ్మతల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం సుశీల్‌కుమార్ అగర్వాల్ దంపతులు రూ. 21 వేల విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు జగదీష్ పట్నాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు గుమ్మడి రామదాసు, అర్చకుడు గోపాల్‌దాస్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



పరామర్శలో నాయకులు

కంచిలి: కత్తివరం గ్రామానికి చెందిన యువకుడు కోరాడ కార్తీక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని కుటుంబాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి మంగళవారం పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దుర్గాసి ధర్మారావు, తులసీదాసు, కోరాడ దుర్యోధన ఉన్నారు.

క్రీడలతో ఆత్మస్థైర్యం



పోటీలను ప్రారంభిస్తున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ఆత్మరక్షణ క్రీడలతో చిన్నారులు, బాలికలు, మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కల్యాణ మండపంలో స్కూల్ ఆఫ్ తైక్వాండో ఇచ్ఛాపురం కోచ్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, కేడెట్ విభాగాల్లో మంగళవారం జిల్లాస్థాయి ఎంపిక పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ ఆర్.ఈశ్వర చంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉలాల భారతీ దివ్య, నాయకులు పిలక విజయ్ భాస్కర్‌రెడ్డి, దాసరి రాజు, రాంబాబు, కాళ్ల దిలీప్, కృష్ణయ్య, ప్రత్తి రాజేష్ ఉన్నారు.

తక్షణ సాయం అందజేత



లక్ష్మికి సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ మూడో వార్డు పరిధి పద్మనాభపురం గ్రామానికి చెందిన పాడి తిరుపతిరావు ఇటీవల మరణించారు. దీంతో ఈ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సాయం రూ. పది వేలు ముంజూరైంది. ఈ మొత్తాన్ని అతని భార్య లక్ష్మికి కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు మంగళవారం అందించారు. వార్డు సచివాలయం కార్యదర్శి గాలి ముకుందరావు, మాజీ కౌన్సిలర్ బదకల పులి రాజు, వార్డు పెద్దలు రంది రాజారావు, కుమ్మర రాజప్పుడు పాల్గొన్నారు.

కోఆప్షన్ సభ్యుడికి మంత్రి సత్కారం



సంతోష్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్‌ను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మంగళవారం సత్కరించారు. వైఎస్సార్‌సీపీకి, సోషల్ మీడియా విభాగానికి ఎనలేని సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, 19, 20 వార్డుల పార్టీ ఇన్‌చార్జిలు అంబటి ఆనందరావు, శిష్టు గోపి పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు చైర్మన్ బళ్ల గిరిబాబు తెలిపారు. సభ్యులంతా విధిగా హాజరు కావాలన్నారు.

ఊరూరా నాలుగేళ్ల సంబరం

- సేవా కార్యక్రమాలు చేపట్టిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై మంగళవారం నాటికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఊరూరా సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. సోంపేట మండలం కొర్లాం గ్రామంలో జరిగిన నాలుగేళ్ల సంబరాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొన్నారు. కేక్‌కట్ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. జగనన్న పాలనలో వర్షాలు సకాలంలో కురవడంతో పంటలు సమృద్ధిగా పండాయన్నారు. ఈ ఏడాది అత్యధిక దిగుబడులు సాధించడంతో రైతులు ఆనందంగా ఉన్నరన్నారు. ప్రజల అభిమానం, దేవుడి దయ ప్రభుత్వానికి ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, నాయకులు తామాడ మోహనరావు, కోట్నీ శ్రీనివాస్,రాజు, పొందూరు గున్నయ్య పాల్గొన్నారు.



కవిటి: కొత్తపుట్టుగలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు



నందిగాం: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు.



టెక్కలి: తమకు చేకూరిన లబ్ధిని వివరిస్తున్న గిన్ని లక్ష్మి, ఉర్లాపు రజని

సంతోషంలో కుటుంబాలు

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో గడచిన నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో లక్షలాది కుటుంబాల్లో సంతోషం నెలకొందని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. టెక్కలిలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నియోజకవర్గంలోని నాయకుల సమక్షంలో కేక్‌కట్ చేసి నాలుగేళ్ల సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన సింగిల్ ఫేజ్ మేనిఫెస్టోను శత శాతం అమలు చేసి ప్రజల మనస్సుల్లో సీఎం జగన్ నిబద్ధత కలిగిన నాయకుడిగా స్థానం సంపాదించారన్నారు. అటువంటి నాయకుడిని మరోసారి సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు పి.వసంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, ఎంపీటీసీ సభ్యురాలు ఎస్.ఉషారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ గున్నమ్మ, నాయకులు టి.జానకీరామయ్య, బి.గౌరీపతి, బి.హరి, ఎస్.శంకర్, బి.నాగేశ్వరరావు, కె.జగన్నాయకులు, ఎస్.భీమారావు, కె.సతీష్, ఎస్.రామిరెడ్డి, ఎం.రమణ, జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, పి.శ్రీను, కె.కామేష్, ఆర్.జయమోహన్, టి.ఫాల్గుణరావు, బి.రామకృష్ణ, సిహెచ్.చిన్నారావు, బి.వెంకటరమణ, డి.శ్రీను, ఆర్.మురళి, డి.కామన్న, కె.ఎల్లయ్య పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేస్తాం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాల్లోని పిల్లల చదువులకు ఆర్థికంగా ఆదుకోవడం, రూపాయి కూడా లంచం తీసుకోకుండా ఇంటి స్థలాలు, ఇంటి వద్దకే పింఛన్లు, రేషన్ బియ్యం అందజేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేస్తామని గిన్ని లక్ష్మి, ఉర్లాపు రజని వెల్లడించారు. పారదర్శకంగా అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

కవిటి: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కొత్తపుట్టుగలో నాలుగేళ్ల విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్, మాజీ ఎంపీపీ నర్తు చామంతి, పులకల శ్రీరాములు, నర్తు అశోక్, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు

నందిగాం: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. నాలుగేళ్ల సంబరాలను స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. హరిదాసుపురంలో స్థానిక సర్పంచ్ కణితి ధనలక్ష్మి, నాయకులు నారాయణమూర్తి, కణితి రామచంద్రుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో కురమాన బాలకృష్ణారావు, రేగల కూర్మారావు, అంబోడి విష్ణు, చిన్ని జోగారావు, బొమ్మాళి గున్నయ్య, తమిరె దేవేంద్ర,పేరాడ రమేష్, వెంకట్, పేరాడ అనిల్, దాలయ్య, బోరుభద్ర సోమేశ్వరరావు, కవిటి ఎర్రన్న, బాలక్రిష్ణ, రోణంకి బాబూరావు, ఆర్.ధర్మారావు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత

ఇచ్ఛాపురం రూరల్: నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో 40 ఏళ్ల సంక్షేమాన్ని చేతల్లో చూపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. లొద్దపుట్టి ప్రజాసంకల్పయాత్ర విజయ స్థూపం వద్ద నాలుగు కిలోల కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్ అభివృద్ధి చేసి చూపించారన్నారు. గాంధీ కలలుగన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రజల గడప వద్దకే సంక్షేమాన్ని చేరువ చేశారన్నారు. మరో ఏడాదిలో మరిన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. అంతకుముందు ధనరాజులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, సీడాప్ చైర్మన్ ఎస్.శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరెడ్డి, ఇచ్ఛాపురం, కంచిలి ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాసురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు యు.నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతీ దివ్య, చాట్ల తులసీదాసురెడ్డి, సల్ల దేవరాజు, వజ్జ మృత్యుంజయం, కారంగి మోహనరావు, రాంపత్ని చిట్టిబాబు, కొల్లి ఈశ్వరరావు, పిలక సంతూ పాల్గొన్నారు.



నందిగాం: హరిదాసుపురంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: పైలాన్ వద్ద కేక్ కట్ చేస్తున్న సాయిరాజ్, లల్లూ

ఆధ్యాత్మిక శోభ



వజ్రపుకొత్తూరు: అమ్మవారి ఘటాలతో వెళ్తున్న పెద్దబొడ్డపాడు మహిళలు



కంచమ్మతల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ రామారావు దంపతులు



కవిటి:పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలా

వజ్రపుకొత్తూరు: గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గ్రామదేవతల సంబరాలు ఉత్సాహంగా జరగడమే దీనికి కారణం. అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు, బాణసంచా కాల్పులు, విద్యుత్ దీపాల వెలుగులు, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామాలన్నీ సందడిగా మారాయి. వజ్రపుకొత్తూరు మండలంలోని లింగాలపాడు, పెద్దబొడ్డపాడు గ్రామాల్లో సంబరాలు సందర్భంగా పగటి వేషాలు చూపరులను అలరించాయి. ఇందులో భాగంగా మహిళలు ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అకట్టుకున్న పగటి వేషాలు

వజ్రపుకొత్తూరు రూరల్: డోకులపాడులో గ్రామ దేవత అంబికా దేవి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం యువకులు, కళాకారులు వేసిన పగటి వేషాలు అకట్టుకున్నాయి. పౌరాణిక వేషాలతో పాటు నాగిని, కోలాటం, కోయ డ్యాన్స్‌లతో అలరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

కంచమ్మతల్లికి చల్లదనం

కంచిలి: కంచమ్మతల్లి చల్లదన మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. వేకువజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. దత్తత గ్రామాల భక్తులు పసుపు నీళ్లను తీసుకొచ్చి అమ్మవారి నిజరూపానికి అభిషేకించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించి ప్రత్యేక వాహనంలో మఠం కంచిలి నుంచి మేళతాళాలు, వివిధ వేషధారణలతో ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మవారికి భక్తులు 108 రకాల నైవేద్యాలను నివేదించారు. హైదరాబాద్ వారిచే క్రేజీ గరల్స్‌తో స్ట్రీట్ డ్యాన్స్, విశాఖపట్నం వారిచే ధాండియా, పద్మనాభపురం ఒడిషా వారిచే సత్యసాయి ధూం ధమాకా, తాడేపల్లిగూడెం వారిచే కాంతారా, వరంగల్ అమ్మాయిలతో తీన్‌మార్ డప్పు వాయిద్యం, విశాఖపట్నం వారిచే రైల్వేస్టేషన్ గ్రౌండ్‌లో క్రేజీ స్టార్స్ డాన్స్ ఈవెంట్ స్టేజ్ ప్రోగ్రాం అలరించాయి. మఠం కంచిలి నుంచి బలియాపుట్టుగ కాలనీ, స్టేట్‌బ్యాంకు వీధి, మెయిన్‌రోడ్డు, రైల్వేస్టేషన్ కూడలి, చేపలబజారు కూడలి, శివాలయం ఏరియాలలో సంబరాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు వివిధ రకాల ప్రసాదాలు పంచిపెట్టారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, చామంతి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. మండల వైఎస్సార్‌సిపి నేత ఇప్పిలి క్రిష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు ఉన్నారు. అమ్మవారిని పలాస ఆర్డీవో తమరాల సీతారామ్మూర్తి, తహసీల్దార్ ఎస్.హైమావతి, సోంపేట సీఐ. ఆర్.వి.ప్రసాద్, ఎస్సై ఎస్.చిరంజీవి దర్శించుకున్నారు.

ముగిసిన గ్రామ దేవత ఉత్సవాలు

ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి గ్రామ దేవత అసిరమ్మతల్లి నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. చివరి రోజున అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మేళతాళాల మధ్య అమ్మవారిని ఊరి పొలిమేర వరకు ప్రజలు సాగనంపారు.

వైభవంగా చింతామణిసంబరం

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం, కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారి సంబర మహోత్సవాన్ని ఉషోదయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపాలుగా భావించే గజముద్దల్ని మేళతాళాలతో ఊరేగించారు. ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా ధూంధమాకా, తీన్‌మార్ నృత్యాలు. జీగంటల మేళం, నాలుగు కాళికాల నృత్య ప్రదర్శనలు నిలిచాయి. మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలాలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ఇచ్ఛాపురం: మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

సరుకుల అందజేత

కాశీబుగ్గ: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న నిరుపేద బాధితుడుకి బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన హెల్పింగ్ వారియర్స్ సభ్యులు నిత్యావసర సరుకులు అందజేశారు. పూండి గ్రామానికి చెందిన సత్యం, భవానీ దంపతుల కుమార్తె జ్ఞానేశ్వరి నాలుగేళ్ల నుంచి వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో సీమ దినేష్ కుమార్ సరుకులు సమకూర్చి అందించారు.

వేతనాలు చెల్లించాలి

కాశీబుగ్గ: వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికులు కోరారు. బకాయి ఉన్న రెండు నెలల జీతాలు, మూడు నెలల హెల్త్ అలవెన్స్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. బకాయి వేతనాలు చెల్లించకపోతే జూన్ రెండో తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని మంగళవారం నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేశారు. సంఘ నాయకులు సీహెచ్ మురగన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి పాల్గొన్నారు.

బొడ్డేపల్లికి నివాళులు

ఇచ్ఛాపురం రూరల్: సుదీర్ఘ రాజకీయాల్లో ప్రజాప్రతినిధిగా బొడ్డేపల్లి రాజగోపాలరావు అందించిన సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. రాజగోపాలరావు శత జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కె.రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు దుక్క ధనలక్ష్మి, మోహన్‌దాస్, పట్నాయక్, బాకి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జూన్‌లోగా గృహాలు పూర్తి

కోటబొమ్మాళి: జూన్‌లోగా జగనన్న గృహనిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కృషి చేయాలని హౌసింగ్ ఈఈ రెడ్డి అనంతరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణాలపై సమీక్షించారు. డీఈ సీతారామయ్య, ఏఈలు పాపినాయుడు, నర్సింగరావు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కొర్లాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



సంక్షేమ బ్రోచర్లను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

సోంపేట: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను చేరువ చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కొర్లాం సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. రేషన్ కార్డు వారీగా చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలందరూ ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కనిపిస్తున్న అభివృద్ధిని టీడీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారనానరు. అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్న వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చని చంద్రబాబును నమ్మవద్దని, ప్రజల కోసం నిరంతరం కష్టపడే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, నాయకులు తామడ మోహన్, పొందూరు గున్నయ్య, కోట్నీ శ్రీనివాసరావు, రాజు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు



మాట్లాడుతున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణాలకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వమే సమకూర్చుతోందని మున్సిపల్ చైర్‌పర్సన పిలక రాజలక్ష్మి అన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో రిసోర్స్ పర్సన్లతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లబ్ధిదారుల్లో అవగాహన కల్పించి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించేలా చూడాలన్నారు. ఎలక్ట్రికల్ ఏఈ గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు, సర్వేయర్ తవిటినాయుడు, మెప్మా సీఎంఏ జానకీరామారావు పాల్గొన్నారు.

కార్మికుల ఆర్థిక సాయం



పుణ్యవతికి సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: బ్రెయిన్ ట్యూమర్‌తో శస్త్ర చికిత్స చేసుకున్న ఉద్దానం రామక్రిష్ణాపురం గ్రామానికి చెందిన పుచ్చ పుణ్యవతికి సౌదీ, గల్ఫ్ కార్మికులు అండగా నిలిచారు. పుణ్యవతి నిరుపేద కావడంతో కుటుంబ పోషణ కష్టమైంది. దీంతో విదేశాల్లో ఉన్న లింగూడు సోమేశ్వరరావు, కారాడ కామరాజు, తామాడ దుర్యోధనరావు, పుచ్చ లక్ష్మీనారాయణ తదితరులు ముందుకొచ్చారు. గల్ఫ్‌లో రూ.31 వేలు సేకరించి ఆమెకు గ్రామపెద్దల సమక్షంలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చింత హేమారావు, మాజీ సర్పంచ్ చింత నారాయణ మూర్తి పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి: వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వాణి తదితరులు



సోంపేట: వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం

టెక్కలి: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేయాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన గ్రామ వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొండేల సుజాత ఆధ్వర్యంలో పట్టణంలోని ఐదు గ్రామ సచివాలయాలకు చెందిన వలంటీర్లను మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వాడ మాట్లాడుతూ.. కరోనా వంటి విపత్కర సమయంలో వలంటీర్ వ్యవస్థ లేకపోతే ఎంతో మంది అవస్థలు పడేవారన్నారు. అలాగే రూపాయి కూడా అవినీతి లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తూ వలంటీర్లు ఆదర్శంగా నిలిచారన్నారు. దువ్వాడ వాణి మాట్లాడుతూ.. ఒకప్పుడు సంక్షేమ పథకం అందాలంటే అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేవన్నారు. ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత వలంటీర్లకు దక్కిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంగా రూపకల్పన చేసిన గ్రామ వలంటీర్లంతా అంకిత భావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ గొండేల సుజాత, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జనకమోహన్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు పి.హేమలత, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ చుక్క గున్నమ్మ, పంచాయతీ ఈవో కె.వినోద్, వార్డు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కవిటి: ప్రభుత్వం, ప్రజలకు వలంటీర్లు వారధిగా నిలిచారని ఎంపీపీ కడియాల పద్మ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ప్రకాష్ అన్నారు. ఆర్.బెలగాం గ్రామసచివాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సహాలపుట్టుగ, బెలగాం సచివాలయాల్లో ఉత్తమ సేవలందించిన గ్రామ వలంటీర్లను దుశ్శాలువలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల నాయకులు మద్దిలి ఈశ్వరరావు, రవిప్రధాన్, బద్దాయి మురళి పాల్గొన్నారు.



కవిటి: బెలగాంలో వలంటీర్ల సన్మానిస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు: వలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని రెయ్యిపాడు సర్పంచ్ బత్సల ధర్మారావు అన్నారు. స్థానిక సచివాలయం ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిచారు. రెయ్యిపాడు, పూడిజగన్నాథపురం సచివాలయాల పరిధిలోని సేవా మిత్ర వలంటీర్లను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సందర్భంగా జగనన్న పరిపాలనకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి అభివృద్ధి, సంక్షేమ పాలనను గుర్తు చేసుకున్నారు. ఏఎంసీ డైరెక్టర్ మద్దిలి తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి మోహిని పాల్గొన్నారు.

సోంపేట: జింకిభద్ర ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బెంకిలి, జింకిభద్ర సచివాలయాల పరిధిలోని వలంటీర్లను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ సత్కరించారు. ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి, పార్టీ నాయకులు సాహుకారి జానీ, పెద్దకోట అనంత్, తామాడ చంద్రశేఖర్, బాబూరావు, కోట్నీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుల సంఘాలకు కేటాయించిన స్థలాల ఆక్రమణ

టెక్కలి: పట్టణంలోని కాటాబంద సమీపంలో కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను కొంతమంది ఆక్రమించారని సొండి కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సమస్యను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. కుల సంఘాల సామాజిక భవనాల కోసం కేటాయించిన స్థలం తనదంటూ యర్ర బైరాగి అనే వ్యక్తి బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు కంచె వేసినట్టు వివరించారు. తమకు న్యాయం చేయాలని కోరారు.